ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

సోమవారం 04, డిసెంబర్ 2023

## తెలంగాణలో నేడు కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం..?

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 03:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే విజయం సాధించింది. హస్తం పార్టీ 64 సీట్లలో జయకేతనం ఎగురవేసింది. తెలంగాణ అసెంబ్లీలో 119 స్థానాలు ఉండగా, ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 60 స్థానాలు. ఈ మార్కు కంటే కాంగ్రెస్ మరో 4 సీట్లు ఎక్కువే గెలిచింది. ఈ నేపథ్యంలో, నేడు తెలంగాణలో కాంగ్రెస్ సీఎం ప్రమాణస్వీకారం చేయనున్నారు. హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. సీఎం అభ్యర్థి ఎవరన్నది నిర్ణయించేందుకు గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు హైదరాబాద్ లోని తాజ్ కృష్ణ హొటల్ కు చేరుకున్నారు. . ఆదివారం రాత్రికి కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించే అవకాశం ఉంది. ఏఐసీసీ పరిశీలకులు కాంగ్రెస్ ఎమ్మెల్యేల అభిప్రాయాలు సేకరించనున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నేడు ఉదయం గవర్నర్ ను కలిసే అవకాశం ఉంది.

సోమవారం 04, డిసెంబర్ 2023







మీ... కాలేరు వెంకటేష్ శాసనసభ్యులు, అంబర్‌పేట నియోజకవర్గం

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

సోమవారం 04, డిసెంబర్ 2023

## ఈ ఓటమి చిన్న స్పీడ్ బ్రేకర్ మాత్రమే: కేటీఆర్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 03:** తెలంగాణ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి అనంతరం ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియా ఎదుటకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఓటమి చిన్న స్పీడ్ బ్రేకర్ మాత్రమేనని తేలిగ్గా తీసుకున్నారు. రాజకీయాలన్న తర్వాత గెలుపు ఓటములు సహజం అని పేర్కొన్నారు. పార్టీ కోసం తమ నేతలు ఎంతో కష్టపడ్డారని, గతం కంటే మంచి మెజారిటీ సాధిస్తామని భావించామని వెల్లడించారు. ఫలితాలు నిరాశకు గురిచేసినా అసంతృప్తి మాత్రం లేదని స్పష్టం చేశారు. ఎగ్జిట్ పోల్స్ తప్పు అని, మాకు 70 ప్లస్ సీట్లు వస్తాయని మొన్న చెప్పాను కానీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని, అందుకే తానేమీ బాధపడడంలేదని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ఫలితాల సరళి చూస్తే ఒక వేవ్ లా అనిపించడంలేదని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. హైదరాబాదులో, మెదక్ జిల్లాలో ఫలితాలు దాదాపు బీఆర్ఎస్ కు అనుకూలంగా ఏకపక్షంగా ఉన్నాయని, కరీంనగర్ జిల్లాలో 40:60 నిష్పత్తిలో ఫలితాలు వచ్చాయని వివరించారు. ఈ పరిస్థితి తమకు కూడా అర్థం కాకుండా ఉందని అన్నారు. ఓటమికి కారణాలు ఇప్పుడే చెప్పలేమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులతో మాట్లాడిన తర్వాత, మా అభ్యర్థుల అనుభవాలు కూడా తెలుసుకుని ఓటమి కారణాలు ఏవన్నది నిర్ణయిస్తాం అని తెలిపారు. గెలిచిన కాంగ్రెస్ పార్టీకి అభినందనలు తెలుపుతున్నానని, ఇకపై సమర్థవంతమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని కేటీఆర్ వెల్లడించారు. 39 స్థానాల్లో గెలిచేందుకు మా నేతలు ఎంతో శ్రమించారు... వారికి నా అభినందనలు అంటూ పేర్కొన్నారు.



## బీఆర్ఎస్ విజయ దరహాసంతో ఎమ్మెల్యే కాలేరు ఎత్తుకొని మరీ కాంగ్రాట్స్ చెబుతున్న అంబర్ పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, డిసెంబర్ 03





### ముఖ్యమంత్రి పదవికి కేసీఆర్ రాజీనామా

## గవర్నర్ తమిళిసై ఆమోదం

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 03:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయఢంకా మోగించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రాజీనామా చేశారు. ఈ మేరకు గవర్నర్‌కు రాజీనామా లేఖ పంపగా ఆమె ఆమోదించింది.

## ప్రగతి భవన్ పేరు మార్చేస్తున్నాం...

### ఇక నుంచి ఇలా పిలవాలి: రేవంత్ రెడ్డి




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 03:** కాంగ్రెస్ పార్టీ మ్యాజిక్ ఫిగర్ దాటిన నేపథ్యంలో, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆదివారం గాంధీభవన్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, మాణిక్ రావ్ ఠాక్రేలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. "2009లో డిసెంబరు 3న శ్రీకాంతాచారి అమరుడయ్యాడు. ఇవాళ డిసెంబరు 3... 2023. నేడు తెలంగాణ ప్రజలు విలక్షణమైన తీర్పుతో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడమే కాకుండా, శ్రీకాంతాచారి ఆత్మ బలిదానానికి ఘనమైన నివాళి ఇచ్చారు. మలి తెలంగాణ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతాచారికి కాంగ్రెస్ పార్టీ తరఫున కూడా నివాళులు అర్పిస్తున్నాం. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీని గెలిపించి, సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలిపే అవకాశాన్ని రాష్ట్ర కాంగ్రెస నాయకత్వానికి ఇచ్చినందుకు తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు. ఈసారి గతంలో జరిగినట్టుగా ఉండదు... సచివాలయ గేట్లు సామాన్యుడికి కూడా తెరుచుకుని ఉంటాయి. ప్రగతి భవన్ ఇకపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ గా మారుతుంది. ఇక నుంచి అది ప్రగతి భవన్ కాదు... ప్రజా భవన్... అది ప్రజల ఆస్తి. దాన్ని ప్రజల కోసమే వినియోగిస్తాం. 2004 నుంచి 2104 వరకు దేశంలో కాంగ్రెస్ ఎలాంటి స్ఫూర్తిదాయక పాలన ఇచ్చిందో, అదే ప్రేరణతో తెలంగాణలోనూ పరిపాలిస్తాం" అని రేవంత్ రెడ్డి వివరించారు.

## తెలంగాణ నూతన డీజీపీగా రవి గుప్తా నియామకం



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 03:** ఎన్నికల కోడ్ ఉల్లంఘించారన్న కారణంతో తెలంగాణ డీజీపీ అంజనీ కుమార్‌ను ఎలక్షన్ కమిషన్(ఈసీ) సస్పెండ్ చేసింది. ఈ పరిణామం చోటు చేసుకున్న గంటల వ్యవధిలోనే రాష్ట్ర ప్రభుత్వం రవి గుప్తాను రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రవి గుప్తా 1990 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన అవినీతి నిరోధక బ్యూరో (ఏసీబీ) డైరెక్టర్ జనరల్‌గా, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

**అంజనీకుమార్‌పై సస్పెన్షన్ ఎందుకంటే...?**


ఆదివారం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తోందని తేలడంతో అంజనీ కుమార్.. ఐపీఎస్ అధికారులు మహేశ్ భగవత్, సంజయ్ కుమార్‌తో కలిసి రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లారు. ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో వీరు రేవంత్‌ను కలవడంతో ఈసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినందుకుగానూ డీజీపీని సస్పెండ్ చేస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే, ఐపీఎస్ అధికారులు మహేశ్ భగవత్, సంజయ్ కుమార్‌లకు వివరణ ఇవ్వాల్సిందిగా షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

### కేసీఆర్, రేవంత్ రెడ్డిలను ఓడించి

## కామారెడ్డిలో వెంకటరమణారెడ్డి గెలుపు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 03:** కామారెడ్డి నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఘన విజయం సాధించారు. ఇక్కడి నుంచి పోటీ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఓటమి చవిచూశారు. మొదటి 13 రౌండ్లు రేవంత్ రెడ్డి ముందంజలో ఉన్నారు. 14వ రౌండు నుంచి కాటిపల్లి వెంకటరమణా రెడ్డి ముందుకు వచ్చారు. అన్ని రౌండ్లు పూర్తయ్యేసరికి కాటిపల్లి వెంకటరమణారెడ్డి తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి కేసీఆర్‌పై 4,273 ఓట్ల మెజార్టీతో గెలిచారు. చివరి రౌండ్లలో రేవంత్ రెడ్డి మూడోస్థానానికి పడిపోయారు.

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/



## షాకింగ్ ఘటన.. రోడ్డుపై వెంటాడి.. వేటాడి



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 03:** పట్టపగలు అందరూ చూస్తుండగా ఓ వ్యక్తిపై ఇద్దరు వ్యక్తులు రాళ్లతో దాడి చేశారు. అనంతరం కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. పెద్ద ఎత్తున బాటసారులు, పిల్లలు గుమికూడా చోద్యం చూడసాగారు. ఎవ్వరూ కనీసం అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. ఇందుకు సంబంధించిన సీసీ టీవీ ఫుటేజీ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సీసీటీవీ ఫుటేజీలో ఓ వ్యక్తిని ఇద్దరు వ్యక్తులు వెంబడిస్తారు. దీంతో బాధిత వ్యక్తి పరిగెత్తుకుంటూ వచ్చి ఓ ఇంటి గోడవద్ద పడిపోతాడు. దీంతో తొలుత వచ్చిన వ్యక్తి రోడ్డుపై ఉన్న రాళ్లు, టైల్స్‌తో కొట్టడం ప్రారంభిస్తాడు. ఆ వెనుకే కత్తి పట్టుకొచ్చిన మరో వ్యక్తి బాధిత యువకుడిపై దాడి చేస్తాడు. ఆనక ఇద్దరు వ్యక్తులు కలిసి బాధితున్ని విచక్షణా రహితంగా కొడుతూ, రాళ్లతో, కత్తితో దాడి చేయడం వీడియోలో కనిపిస్తుంది. దీంతో పాఠశాల విద్యార్థులు, చుట్టు పక్కల వాళ్లు పెద్ద ఎత్తున గుమికూడి చోద్యం చూడసాగారే గానీ ఎవరు ఆపే ప్రయత్నం చేయలేదు. ఇంతలో ఆ ఇంటి నుంచి ఓ మహిళ బయటికి వచ్చి ఏదో చెప్పడంతో వాళ్లు కొట్టడం మానివేసి వెళ్లిపోతారు. ఆ తర్వాత కొద్దిసేపటికి బాధిత యువకుడు కూడా లేచి వెళ్లిపోవడం వీడియోలో కనిపిస్తుంది.

సోమవారం 04, డిసెంబర్ 2023 

తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోదీ ఏం చెప్పారంటే?

4లో..



కౌన్ బనేగా సీఎం?'- మూడు రాష్ట్రాల్లో బీజేపీ ముఖ్యమంత్రులు ఎవరంటే?

4లో..



ఎల్లుండి 'ఇండియా' బ్లాక్ తదుపరి సమావేశం.. కాంగ్రెస్ పార్టీ పిలుపు

4లో..



## అంబర్ పేటపై మళ్లీ గులాబీ జెండా రెపరెపలు

- అభివృద్ధి, సంక్షేమానికే జనం జేజేలు
- బిస్తర్ బిడాయించిన బీజేపీ... మూడ్రోజుల ముందే చేతులెత్తేసిన కాంగ్రెస్
- ప్రతి పక్షాల కుట్రలు నమ్మని ఓటర్లు
- మొత్తం 18 రౌండ్లలోనూ క్లీన్ స్వీప్
- 24వేల537 ఓట్ల భారీ మెజార్టీతో బీఆర్ఎస్ విజయ కేతనం
- నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానన్న ఎమ్మెల్యే కాలేరు







ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, డిసెంబర్ 03: అంబర్ పేట నియోజకవర్గంపై మళ్లీ గులాబీ జెండా రెపరెపలాడింది. గత ఐదేండ్ల కాలంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి ఓ వైపు.. ఇంటింటికి సంక్షేమ పథకాల ఫలాలు మరో వైపు వెరసి జనం జేజేలు కొట్టారు. ప్రతి పక్ష అభ్యర్థులు ఎన్ని కుట్రలు పన్నినా ఓటర్లు నమ్మలేదు..బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్ దెబ్బకు బీజేపీ అభ్యర్థి సి.కృష్ణయాదవ్ బిస్తర్ చుట్టుకొని వెళ్లగా.. కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రోహిణ్ రెడ్డి గత మూడ్రోజుల ముందే చేతులెత్తేశాడు. ఆదివారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభంకాగా మొత్తం 14 టేబుల్లపై 18 రౌండ్లలోనూ క్లీన్ స్వీప్ చేస్తూ బీఆర్ఎస్ ఎవరూ ఊహించని విధంగా ఆధిక్యత కనపరిచింది. చివరి రౌండ్ ముగిసే సరికి బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్ మొత్తం 74 వేల 416 ఓట్లు సాధించగా.. రెండవ స్థానంలో బీజేపీ అభ్యర్థి సి.కృష్ణయాదవ్ 48 వేల 879 ఓట్లు సాధించాడు. మూడవ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రోహిణ్ రెడ్డి 18 వేల 4 ఓట్లతో అయ్యిందనిపించగా కాలేరు వెంకటేశ్ 24 వేల 537 ఓట్ల భారీ మెజార్టీతో విజయ కేతనం ఎగుర వేశాడు. నారాయణ గూడ రెడ్డి కాలేజీ కౌంటింగ్ సెంటర్ లో అధికారింగా సర్టిఫికెట్ అందుకున్న సందర్భంగా కాలేరు మాట్లాడుతూ.... తనపై నమ్మకంతో ఓట్లు వేసిన నియోజకవర్గం ప్రజల రుణం తీసుకుంటానని హామీ ఇచ్చారు. కాలేరు గెలుపుతో గులాడీ దండుతో పాటు అభిమానులు సంబరాల్లో మునిగి తేలారు.

## కాంగ్రెస్ దెబ్బకు కారు ఫంచర్

**'హస్త' గతమైన తెలంగాణ.. ● జిల్లాల వారీగా పార్టీలకు వచ్చిన సీట్లు ఏవంటే..!**




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 03:** తెలంగాణలో కాంగ్రెస్ దెబ్బకు కారు పంచర్ అయ్యింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ హస్తగతం అయ్యింది. మొత్తం 119 నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు 64 సీట్లు రాగా బీఆర్ఎస్‌కు 39 సీట్లు, బీజేపీకి 8, ఎంఐఎం-7, సీపీఐ-1 స్థానంలో విజయం సాధించాయి. ఉమ్మడి జిల్లాల వారీగా చూసుకుంటే వరంగల్ జిల్లాలో 12 నియోజకవర్గాలకు గాను కాంగ్రెస్-10, బీఆర్ఎస్-2, ఖమ్మం జిల్లాలో 10 నియోజకవర్గాలకు గాను కాంగ్రెస్ -8, సీపీఐ-1, బీఆర్ఎస్-1, నల్గొండ జిల్లాలో 12 నియోజకవర్గాలకు గాను కాంగ్రెస్-11, బీఆర్ఎస్-1 స్థానంలో గెలుపొందింది. ఇక మహబూబ్ నగర్ జిల్లాలో 14 నియోజకవర్గాలకు గాను కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ -2, మెదక్ జిల్లాలో 10 నియోజకవర్గాలకు గాను కాంగ్రెస్-3, బీఆర్ఎస్-7, రంగారెడ్డి జిల్లాలో 14 నియోజకవర్గాలకు గాను కాంగ్రెస్-4, బీఆర్ఎస్-10, హైదరాబాద్ జిల్లాలో 15 నియోజకవర్గాలకు గాను బీఆర్ఎస్-7, ఎంఐఎం-7, బీజేపీ-1, కరీంగనర్ జిల్లాలో 13 నియోజకవర్గాలకు గాను కాంగ్రెస్ -8, బీఆర్ఎస్-5, నిజామాబాద్ జిల్లాలో 9 నియోజవకర్గాలకు గాను కాంగ్రెస్-4, బీఆర్ఎస్-2, బీజేపీ-3, ఆదిలాబాద్ జిల్లాలో 10 నియోజకవర్గాలకు గాను కాంగ్రెస్ -4, బీఆర్ఎస్-2, బీజేపీ-4 స్థానాల్లో విజయం సాధించాయి.

మిగతా..4లో



ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
జనరల్ న్యూస్ సోమవారం 04, డిసెంబర్ 2023


## ఫలితాలు ఊహించినవే.. 'ఇండియా' బ్లాక్ సమావేశంలో చర్చిస్తాం: శరద్ పవార్

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , డిసెంబర్ 03:** మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఊహించినవేనని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) అధినేత శరద్ పవార్ అన్నారు. ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్ తదుపరి సమావేశంలో ఈ ఫలితాలపై విశ్లేషణ జరుపుతామని తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో ఈ నెల 6న 'భారత్' కూటమి తదుపరి సమావేశం జరుగనున్నది.కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పేలవమైన ప్రదర్శనపై జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ) జనరల్ సెక్రటరీ నిఖిల్ స్పందించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ 'భారత్' కూటమికి నాయకత్వం వహించాలని ఆయన సూచించారు. 'ఐదు రాష్ట్రాల ఎన్నికలపై కాంగ్రెస్ నిమగ్నమైంది. కూటమిని పట్టించుకోలేదు. అయినప్పటికీ బాగా పనిచేయలేదని ఫలితాల్లో వెల్లడైంది' అని అన్నారు. 'భారత్' కూటమికి రూపశిల్పి అయిన నితీశ్ కుమార్ మాత్రమే దానికి నేతృత్వం వహించగలరని వ్యాఖ్యానించారు.



| నెం. | నియోజకవర్గం | గెలుపొందిన అభ్యర్థి | పార్టీ |
|---|---|---|---|
| | **ఉమ్మడి ఆదిలాబాద్** | | |
| 1 | సిర్పూర్ | పాల్వాయి హరీష్ బాబు | బీజేపీ |
| 2 | చెన్నూరు (ఎస్సీ) | గడ్డం వివేకానంద్ | కాంగ్రెస్ |
| 3 | బెలంపల్లి (ఎస్సీ) | గడ్డం వినోద్ | కాంగ్రెస్ |
| 4 | మంచిర్యాల | కే. ప్రేమ్ సాగర్ రావు | కాంగ్రెస్ |
| 5 | అసిఫాబాద్ (ఎస్టీ) | కోవా లక్ష్మి | బీఆర్ఎస్ |
| 6 | ఖానాపూర్ (ఎస్టీ) | వెడ్మ బొజ్జు పటేల్ | కాంగ్రెస్ |
| 7 | ఆదిలాబాద్ | పాయల్ శంకర్ | బీజేపీ |
| 8 | బోథ్ (ఎస్టీ) | అనిల్ జాదవ్ | బీఆర్ఎస్ |
| 9 | నిర్మల్ | ఏలేటి మహేశ్వర్ రెడ్డి | బీజేపీ |
| 10 | ముథోల్ | రామారావు పటేల్ పవార్ | బీజేపీ |
| | **నిజామాబాద్** | | |
| 11 | ఆర్మూర్ | పైడీ రాకేష్ | బీజేపీ |
| 12 | బోధన్ | సుదర్శన్ రెడ్డి | కాంగ్రెస్ |
| 13 | జుక్కల్ (ఎస్సీ) | లక్ష్మీకాంత రావు | కాంగ్రెస్ |
| 14 | బాన్సువాడ | పోచారం శ్రీనివాస్ | బీఆర్ఎస్ |
| 15 | ఎల్లారెడ్డి | మదన్ మోహన్ రావు | కాంగ్రెస్ |
| 16 | కామారెడ్డి | కే. వెంకట్ రమణ రెడ్డి | బీజేపీ |
| 17 | నిజామాబాద్ అర్బన్ | సూర్య నారాయణ | బీజేపీ |
| 18 | నిజామాబాద్ రూరల్ | ఆర్. భూపతి రెడ్డి | కాంగ్రెస్ |
| 19 | బాల్కొండ | వేముల ప్రశాంత్ రెడ్డి | బీఆర్ఎస్ |
| | **కరీంనగర్** | | |
| 20 | కోరుట్ల | కే. సంజయ్ రావు | బీఆర్ఎస్ |
| 21 | జగిత్యాల | టీ. జీవన్ రెడ్డి | కాంగ్రెస్ |
| 22 | ధర్మపురి (ఎస్సీ) | లక్ష్మణ్ కుమార్ | కాంగ్రెస్ |
| 23 | రామగుండం | మక్కాన్ సింగ్ | కాంగ్రెస్ |
| 24 | మంథని | దుద్దిళ్ల శ్రీధర్ బాబు | కాంగ్రెస్ |
| 25 | పెద్దపల్లి | విజయ రమణారావు | కాంగ్రెస్ |
| 26 | కరీంనగర్ | గంగుల కమలాకర్ | బీఆర్ఎస్ |
| 27 | చొప్పదండి(ఎస్సీ) | మేడిపల్లి సత్యం | కాంగ్రెస్ |
| 28 | వేములవాడ | ఆది శ్రీనివాస్ | కాంగ్రెస్ |
| 29 | సిరిసిల్ల | కేటీఆర్ | బీఆర్ఎస్ |
| 30 | మానకొండూరు(ఎస్సీ) | కే. సత్య నారాయణ | కాంగ్రెస్ |
| 31 | హుజురాబాద్ | పాడి కౌశిక్ రెడ్డి | బీఆర్ఎస్ |
| 32 | హుస్నాబాద్ | పొన్నం ప్రభాకర్ | కాంగ్రెస్ |
| | **ఉమ్మడి మెదక్** | | |
| 33 | సిద్దిపేట | తన్నీర్ హరీష్ రావు | బీఆర్ఎస్ |
| 34 | మెదక్ | మైనంపల్లి రోహిత్ | కాంగ్రెస్ |
| 35 | నారాయణఖేడ్ | సంజీవ్ రెడ్డి | కాంగ్రెస్ |
| 36 | ఆందోల్ (ఎస్సీ) | దామోదర రాజనర్సింహ | కాంగ్రెస్ |
| 37 | నరసాపూర్ | సునీత లక్ష్మారెడ్డి | బీఆర్ఎస్ |
| 38 | జహీరాబాద్ (ఎస్సీ) | మాణిక్ రావు | బీఆర్ఎస్ |
| 39 | సంగారెడ్డి | చింతా ప్రభాకర్ | బీఆర్ఎస్ |
| 40 | పటాన్ చెరు | గుడేం మహిపాల్ రెడ్డి | బీఆర్ఎస్ |
| 41 | దుబ్బాక | కొత్త ప్రభాకర్ రెడ్డి | బీఆర్ఎస్ |
| 42 | గజ్వేల్ | కే. చంద్రశేఖర్ రావు(కేసీఆర్) | బీఆర్ఎస్ |
| | **ఉమ్మడి రంగా రెడ్డి** | | |
| 43 | మేడ్చల్ | చేమకూర మల్లారెడ్డి | బీఆర్ఎస్ |
| 44 | మల్కాజ్ గిరి | మర్రి రాజశేఖర్ రెడ్డి | బీఆర్ఎస్ |
| 45 | కుత్బుల్లాపూర్ | కేపీ వివేకానంద | బీఆర్ఎస్ |
| 46 | కుకట్ పల్లి | మాధవరాం కృష్ణారావు | బీఆర్ఎస్ |
| 47 | ఉప్పల్ | బండారి లక్ష్మారెడ్డి | బీఆర్ఎస్ |
| 48 | ఇబ్రహీంపట్నం | మల్ రెడ్డి రంగారెడ్డి | కాంగ్రెస్ |
| 49 | ఎల్బీనగర్ | దేవిరెడ్డి సుధీర్ రెడ్డి | బీఆర్ఎస్ |
| 50 | రాజేంద్రనగర్ | టి ప్రకాష్ గౌడ్ | బీఆర్ఎస్ |
| 51 | మహేశ్వరం | సబితా ఇంద్రారెడ్డి | బీఆర్ఎస్ |
| 52 | శేరిలింగంపల్లి | అరికెపూడి గాంధీ | బీఆర్ఎస్ |
| 53 | చేవెళ్ల (ఎస్సీ) | కాలె యాదయ్య | బీఆర్ఎస్ |
| 54 | పరిగి | టీ. రామ్మోహన్ రెడ్డి | కాంగ్రెస్ |
| 55 | వికారాబాద్ (ఎస్సీ) | గడ్డం ప్రసాద్ కుమార్ | కాంగ్రెస్ |
| 56 | తాండూరు | బి. మనోహర్ రెడ్డి | కాంగ్రెస్ |
| | **ఉమ్మడి హైదరాబాద్** | | |
| 57 | ముషీరాబాద్ | ముఠా గోపాల్ | బీఆర్ఎస్ |
| 58 | మలక్ పేట్ | అహ్మద్ బిన్ అబ్దులా బలాల | ఎంఐఎం |
| 59 | అంబర్ పేట | కాలేరు వెంకటేష్ | బీఆర్ఎస్ |
| 60 | ఖైరతాబాద్ | దానం నాగేందర్ | బీఆర్ఎస్ |
| 61 | జూబ్లీహిల్స్ | మాగంటి గోపీనాథ్ | బీఆర్ఎస్ |
| 62 | సనత్ నగర్ | తలసాని శ్రీనివాస్ | బీఆర్ఎస్ |
| 63 | నాంపల్లి | మహ్మద్ ఫిరోజ్ ఖాన్"2222 | ఎంఐఎం |
| 64 | కార్వాన్ | కౌసర్ మోహినుద్దీన్ | ఎంఐఎం |
| 65 | గోషామహల్ | రాజాసింగ్ | బీజేపీ |
| 66 | చార్మినార్ | జుల్ఫికర్ అహ్మద్ ఆలీ | ఎంఐఎం |
| 67 | చాంద్రాయణ గుట్ట | అక్బరుద్దీన్ ఓవైసీ | ఎంఐఎం |
| 68 | యాకుత్పురా | వీరేందర్ యాదవ్ | బీజేపీ |
| 69 | బహదూర్పురా | మహ్మద్ ముబీన్ | ఎంఐఎం |
| 70 | సికింద్రాబాద్ | టి. పద్మారావు | బీఆర్ఎస్ |
| 71 | కంటోన్మెంట్ (ఎస్సీ) | లాస్య నందిత | బీఆర్ఎస్ |
| | **ఉమ్మడి మహబుబ్ నగర్** | | |
| 72 | కొడంగల్ | రేవంత్ రెడ్డి | కాంగ్రెస్ |
| 73 | నారాయణపేట | పర్ణిక రెడ్డి చిట్టెం | కాంగ్రెస్ |
| 74 | మహబూబ్ నగర్ | వై .శ్రీనివాస్ రెడ్డి | కాంగ్రెస్ |
| 75 | జడ్చర్ల | అనిరుధ్ రెడ్డి | కాంగ్రెస్ |
| 76 | దేవరకద్ర | జీ. మధుసుధన్ రెడ్డి | కాంగ్రెస్ |
| 77 | మక్తల్ | వారిటి శ్రీహరి రామ్మోహన్ | కాంగ్రెస్ |
| 78 | వనపర్తి | మేఘారెడ్డి | కాంగ్రెస్ |
| 79 | గద్వాల | కృష్ణమోహన్ రెడ్డి | బీఆర్ఎస్ |
| 80 | అలంపూర్ (ఎస్సీ) | విజయుడు | బీఆర్ఎస్ |
| 81 | నాగర్ కర్నూల్ | కే. రాజేశ్ రెడ్డి | కాంగ్రెస్ |
| 82 | అచ్చంపేట (ఎస్సీ) | సీహెచ్ వంశీకృష్ణ | కాంగ్రెస్ |
| 83 | కల్వకుర్తి | కసిరెడ్డి నారాయణ రెడ్డి | కాంగ్రెస్ |
| 84 | కొల్లాపూర్ | జూపల్లి కృష్ణారావు | కాంగ్రెస్ |
| 85 | షాద్ నగర్ | శంకరయ్య | కాంగ్రెస్ |
| | **ఉమ్మడి నల్గొండ** | | |
| 86 | దేవరకొండ (ఎస్టీ) | బాలు నాయక్ | కాంగ్రెస్ |
| 87 | నాగార్జునసాగర్ | కె. జైవీర్ రెడ్డి | కాంగ్రెస్ |
| 88 | మిర్యాలగూడ | బత్తుల లక్ష్మారెడ్డి | కాంగ్రెస్ |
| 89 | హుజూర్ నగర్ | ఉత్తమ్ కుమార్ రెడ్డి | కాంగ్రెస్ |
| 90 | కోదాడ | ఎన్. పద్మావతి రెడ్డి | కాంగ్రెస్ |
| 91 | సూర్యాపేట | జగదీశ్ రెడ్డి | బీఆర్ఎస్ |
| 92 | నల్గొండ | కోమటిరెడ్డి వెంకట రెడ్డి | కాంగ్రెస్ |
| 93 | మునుగోడు | కే రాజగోపాల్ రెడ్డి | కాంగ్రెస్ |
| 94 | భువనగిరి | కుంభం అనిల్ కుమార్ | కాంగ్రెస్ |
| 95 | నకిరేకల్ (ఎస్సీ) | వేముల వీరేశం | కాంగ్రెస్ |
| 96 | తుంగతుర్తి | మందుల సామిల్ | కాంగ్రెస్ |
| 97 | ఆలేరు | బీర్ల ఐలయ్య | కాంగ్రెస్ |
| | **ఉమ్మడి వరంగల్** | | |
| 98 | జనగాం | పల్లా రాజేశ్వర్ రెడ్డి | బీఆర్ఎస్ |
| 99 | స్టేషన్ ఘనపూర్ (ఎస్సీ) | కడియం శ్రీహరి | బీఆర్ఎస్ |
| 100 | పాలకుర్తి | యశస్విని రెడ్డి | కాంగ్రెస్ |
| 101 | డోర్నకల్ (ఎస్టీ) | జే రామ్ చంద్రు నాయక్ | కాంగ్రెస్ |
| 102 | మహబూబాబాద్(ఎస్టీ) | మురళి నాయక్ | కాంగ్రెస్ |
| 103 | నర్సంపేట | దొంతి మాధవ రెడ్డి | కాంగ్రెస్ |
| 104 | పరకాల | రేవూరి ప్రకాశ్ రెడ్డి | కాంగ్రెస్ |
| 105 | వరంగల్ పశ్చిమ | నాయిని రాజేందర్ రెడ్డి | కాంగ్రెస్ |
| 106 | వరంగల్ తూర్పు | కొండా సురేఖ | కాంగ్రెస్ |
| 107 | వర్ధన్నపేట (ఎస్టీ) | కేఆర్ నాగరాజ్ | కాంగ్రెస్ |
| 108 | భూపాలపల్లి | సత్యనారాయణరావు | కాంగ్రెస్ |
| 109 | ములుగు (ఎస్టీ) | అనసూయ (సీతక్క) | కాంగ్రెస్ |
| | **ఉమ్మడి ఖమ్మం** | | |
| 110 | పినపాక (ఎస్టీ) | పాయం వెంకటేశ్వర్లు | కాంగ్రెస్ |
| 111 | ఇల్లందు (ఎస్టీ) | కోరం కనకయ్య | కాంగ్రెస్ |
| 112 | ఖమ్మం | తుమ్మల నాగేశ్వర్ రావు | కాంగ్రెస్ |
| 113 | పాలేరు | పొంగులేటీ శ్రీనివాస్ | కాంగ్రెస్ |
| 114 | మధిర (ఎస్సీ) | మల్లు భట్టి విక్రమార్క | కాంగ్రెస్ |
| 115 | వైరా (ఎస్టీ) | మాలోతు రాందాస్ | కాంగ్రెస్ |
| 116 | సత్తుపల్లి (ఎస్సీ) | మట్ట రాగమయి | కాంగ్రెస్ |
| 117 | కొత్తగూడెం | కూనంనేని సాంబశివరావు | సిపిఐ |
| 118 | అశ్వరావుపేట (ఎస్టీ) | జే ఆదినారాయణ | కాంగ్రెస్ |
| 119 | భద్రాచలం (ఎస్టీ) | తెల్లం వెంకట్రావు | బీఆర్ఎస్ |

## మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్ గడ్ లలో కమలానికే పట్టం!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 03:** సార్వత్రిక ఎన్నికలకు సెమీ ఫైనల్స్‌లా భావించే ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో నాలుగు రాష్ట్రాల ఫలితాలు వెలువడ్డాయి. మధ్యప్రదేశ్ లో మరోసారి బీజేపీకి ప్రజలు పట్టం కట్టారు. ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచి స్పష్టమైన మెజార్టీని బేజీపీ ప్రదర్శించింది. రాష్ట్రంలో 230 స్థానాలకు.. ప్రభుత్వ ఏర్పాటుకు 116 స్థానాల్లో విజయం సాధించాల్సి ఉండగా.. బీజేపీ ఇప్పటికే 141 స్థానాల్లో జయకేతనం ఎగురవేసింది. మరో 20కి పైగా స్థానాల్లో ఆధిక్యంలో దూసుకెళ్తోంది. 165o స్థానాల అఖండ మెజార్టీతో ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది. మరోవైపు సీఎం అభ్యర్థి ఎవరనే దానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది.మధ్యప్రదేశ్‌లో 2018 మినహా రాష్ట్ర ప్రజలు బీజేపీ వైపే మొగ్గు చూపారు. 2003లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 173 స్థానాల్లో గెలుపొంది అధికారంలోకి వచ్చింది. 2008లో 143, 2013లో 165 స్థానాల్లో గెలుపొందింది. 2018లో కాంగ్రెస్ 119, బీజేపీ 109 స్థానాలు గెలుచుకున్నాయి. రాష్ట్రంలో కమల్‌నాథ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీ.. 2020లో జ్యోతిరాదిత్య సింధియా తిరుగుబాటుతో అధికారాన్ని కోల్పోయింది. ఆయన బీజేపీకి మద్దతు తెలపడంతో శివరాజ్ సింగ్ చౌహాన్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు.




**రాజస్థాన్...**

రాజస్తాన్‌లో కాంగ్రెస్ ఎన్నికల సాంప్రదాయాన్ని తిరగరాయాలని ఎంతో వ్యూహంతో ముందుకొచ్చింది. ఆఖరికి రాజస్థాన్ కాంగ్రెస్ పార్టీలోని అంతర్గ విభేధాలను పక్కన పెట్టి ఐక్యతను చాటుకుంది. తాము ఒక్కటేనని చెప్పింది. ఏడు గ్యారంటీ హామీలతో ముందుకొచ్చింది. ఇవేమి రాజస్థాన్ ప్రజల మనసును గెలుచుకోలేకపోయాయి. గత కొన్నేళు ్లగా పాలనలో చూసిని అవినీతీ, అల్లర్లు, పేపర్ లీకేజ్‌లు కాంగ్రెస్ పార్టీకి పాలన పరంగా మాయని మచ్చలుగా ఉన్నాయి.ఇవే కాంగ్రెస్‌కి మళ్లీ అధికారాన్ని చేజిక్కించుకోకపోవడానికి ప్రధాన కారణం అని చెప్పొచ్చు. అదీగాక బీజేపీ ప్రచార వ్యూహంలో కాంగ్రెస్ మైనస్‌లను హైలెట్ చేస్తూ ?ప్రజల్లో వెళ్లింది. అలాగే రాజస్థాన్‌లో ఆనవాయితీగా ఒకసారి గెలిచిన పార్టీ మరోసారి గెలవదనే సెంటిమెంట్‌ను బీజేపీ నమ్ముతూ.. విజయావకాశాలపై ధీమాతో ఉంది. పైపెచ్చు.. తాము అధికారంలో ఉండగా రాజస్థాన్‌కి చేసిన నిధుల కేటాయింపు ఓటర్లకు గుర్తుచేస్తూ.. వాళ్లను ప్రసన్నం చేసుకుంది. అన్నింటికంటే ముఖ్యంగా.. కాంగ్రెస్‌లోని ఐక్యత లోపాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని సత్తా చాటింది.

**మధ్యప్రదేశ్..**

మధ్య ప్రదేశ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మళ్ళీ అధికారాన్ని చేజిక్కించుకోవడానికి పకడ్బంధీగా వ్యూహాన్ని రచించింది. కర్ణాటకలో తాము చేసిన హామీలకు ప్రజలు బ్రహ్మరథం పట్టడంతో అదే తరహాలో మధ్య ప్రదేశ్‌లో కూడా కొన్ని ఉచిత పథకాలను ప్రకటించింది. ఉచితాలను ప్రధానాస్త్రంగా చేసుకున్న కాంగ్రెస్ పార్టీ అధికార బీజేపీ ప్రభుత్వ అవినీతిని కూడా లక్ష్యం చేసుకుని ప్రచారానికి శ్రీకారం చుట్టింది. గానీ మధ్యప్రదేశ్ అధికార పార్టీ బీజేపీ కాంగ్రెస్‌ని ఢీ కొనేలా సరికొత్త హామీలతో ముందుకొచ్చింది.ముఖ్యంగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి 25-30 గ్రామాలకు ఒక 'సీఎం రైజ్' స్కూల్‌ను ఏర్పాటు చేస్తామని ఓటర్లను ఆకర్షించారు. అలాగే లాడ్లీ బెహనా యోజన, కేంద్ర ఉజ్వల యోజన వంటి పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. అదీగాక బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చింది. అలాగా ప్రచార ర్యాలీలో రానున్న కాలంలో మధ్యప్రదేశ్‌ను మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి ప్రజల నమ్మకాన్ని పొందింది. ఈ నేపథ్యంలోనే బీజేపీ మధ్యప్రదేశ్‌లో అత్యధిక ఓట్లతో ప్రభంజనం సృష్టించి విజయం సాధించింది.

**చత్తీస్‌గఢ్..**

చత్తీస్‌గఢ్‌లో ప్రధానంగా ప్రభుత్వ వ్యతిరేకత తోపాటు ఆ రాష్ట్ర సీఎం భూపేష్ బఘేల్, అతని మంత్రులపై వచ్చిన ఆరోపణలు కాంగ్రెస్ మైనస్ అయ్యాయి. అందువల్లే కాంగ్రెస్ దారుణ పరాజయాన్ని అందుకుంది. ముఖ్యమంత్రి భూపేష్ తన నియోజకవర్గం నుంచి గెలిచినప్పటికీ అతని పార్టీ మ్రాతం ఘోరంగా ఓడిపోయింది. ఇవన్నీ బీజేపీ కలిసోచ్చాయి. ఒకరకంగా చెప్పాలంటే కాంగ్రెస్ పార్టీలోని అనేకృత, పాలనాలోపాలే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో వైఫల్యతకు కారణాలని చెప్పాలి.

## కౌన్ బనేగా సీఎం?'- మూడు రాష్ట్రాల్లో బీజేపీ ముఖ్యమంత్రులు ఎవరంటే?



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 03:** మధ్యప్రదేశ్?, ఛత్తీస్?గఢ్?, రాజస్థాన్? రాష్ట్రాల శాసనసభ ఎన్నికల గెలుపుతో బీజేపీలో జోష్ పెరిగింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి పీఠంపై ఉత్కంఠ నెలకొంది. మధ్యప్రదేశ్?లో సీఎం రేసులో శివరాజ్ సింగ్ సహా కేంద్రమంత్రులు నరేంద్ర తోమర్?, జ్యోతిరాధిత్య సింధియా ఉన్నారు. వీరిలో శివరాజ్?వైపే మరోసారి బీజేపీ అధిష్ఠానం మొగ్గు చూపే అవకాశాలు ఉన్నాయి.

**మరోసారి సీఎంగా శివరాజ్?..**

మధ్యప్రదేశ్ సీఎం? శివరాజ్?సింగ్?పై కొంత వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో ఎన్నికల సమయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించింది బీజేపీ. ఆయన్ను పక్కనబెడుతున్నామనే సంకేతాలిస్తూ కేంద్ర మంత్రులను, ముఖ్యనేతలను రంగంలోకి దించింది. సీఎం అభ్యర్థి ఎవరో ప్రకటించకుండానే ఎన్నికలకు వెళ్లింది. అయితే ఆదివారం విడుదలైన మధ్యప్రదేశ్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 150 సీట్లకు పైగా విజయం సాధించడంలో శివరాజ్ కరిష్మా కూడా కారణమని పార్టీ అధిష్ఠానం భావిస్తోంది. ఈ నేపథ్యంలో మరోసారి శివరాజ్?నే సీఎం పీఠంపై కూర్చోబెట్టేందుకు యోచిస్తోందని పార్టీ వర్గాలు తెలిపాయి.

కాగా.. మధ్యప్రదేశ్? సీఎం రేసులో శివరాజ్?కు పోటీగా కేంద్రమంత్రులు నరేంద్ర తోమర్?, జ్యోతిరాథిత్య సింధియా ఉన్నారు. శివరాజ్?ను పక్కనపెట్టి వీరిలో ఒకరిని బీజేపీ అధిష్ఠానం సీఎం కుర్చీలో కూర్చోబెడుతుందని వార్తలు వచ్చాయి. అయితే శివరాజ్ నేతృత్వంలో ఎన్నికలకు వెళ్లి భారీ విజయం సాధించడం వల్ల ఆయన వైపు మరోసారి మొగ్గు చూపే అవకాశాలు ఉన్నాయి.

**రాజస్థాన్? పీఠం ఎవరిదో?**

రాజస్థాన్?లో స్పష్టమైన మెజారిటీ సాధించిన బీజేపీ.. సీఎం కుర్చీలో ఎవరిని కూర్చోబెడుతుందనేది ఆసక్తికరం. సీఎం రేసులో మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే, కేంద్రమంత్రులు గజేంద్ర షెకావత్, అర్జున్?రామ్ మేఘ్?వాల్?, రాజస్థాన్ బీజేపీ చీఫ్? సీపీ జోషి, ఎంపీ దియా కుమారి, మహంత్ బాలక్?నాథ్ యోగి ఉన్నారు. మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజేకు పార్టీపై పట్టు, రెండు సార్లు సీఎంగా చేసిన అనుభవం ఉండడం వల్ల ఆమెకు ముఖ్యమంత్రి పీఠం లభించే అవకాశాలు ఉన్నాయి.

కేంద్రమంత్రి అర్జున్?రామ్ మేఘ్?వాల్?.. ఎస్?సీ వర్గానికి చెందిన వ్యక్తి కావడం ఆయనకు కలిసొచ్చే అంశమని చెప్పాలి. అలాగే యాదవ కులానికి చెందిన మహంత్ బాలక్?నాథ్ యోగి కూడా సీఎం రేసులో ఉన్నారు. హిందీ రాష్ట్రాల్లో ఓబీసీలు ఎక్కువ ఉండడం, హిందుత్వ కోసం ఆయనకు పగ్గాలు అప్పజెప్పే అవకాశాలను కొట్టిపారేయలేం. అలాగే రాజ్?పుత్ వర్గానికి చెందిన గజేంద్ర సింగ్ షెకావత్ కూడా ముఖ్యమంత్రి పీఠం రేసులో ఉన్నారు. ఇప్పటికే రాజ్‌పుత్‌కు వర్గానికి చెందిన చెందిన యోగి ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామీ సీఎంలుగా ఉన్నారు. అలాగే లోక్?సభ స్పీకర్ ఓం బిర్లా కూడా మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారని.. అధిష్ఠానం అండదండలు ఆయనకు ఉన్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి. లోక్?సభ ఎన్నికలకు నాలుగు నెలల వ్యవధి మాత్రమే ఉండడం వల్ల పార్టీ అధిష్ఠానం సామాజిక సమీకరణాలను సైతం పరిగణనలోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

**చావల్? బాబాకే ఛత్తీస్?గఢ్?!**

ఛత్తీస్?గఢ్?లో మాజీ ముఖ్యమంత్రి రమణ్ సింగ్ సీఎం రేసులో ఉన్నారు. ఆయనకు పోటీగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్ కుమార్ సావో, ప్రతిపక్ష నేత ధరమ్?లాల్ కౌశిక్, మరోనేత ఓపీ చౌదరి నిలిచారు. రమణ్?సింగ్ మినహా ముగ్గురు నాయకులు ఓబీసీ వర్గానికి చెందినవారే కావడం గమనార్హం. అయితే పార్టీ అధిష్ఠానం మాత్రం రమణ్ సింగ్ వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.

# తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్

## ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోదీ ఏం చెప్పారంటే?

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , డిసెంబర్ 03:** రాజస్థాన్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధాని నరేంద్ర మోదీ మొదటిసారిగా స్పందించారు. ఓటు వేసిన నాలుగు రాష్ట్రాల ప్రజలకు సెల్యూట్ అంటూ సందేశం ఇచ్చారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ ఎన్నికల ఫలితాలు భారత ప్రజలకు సుపరిపాలన, అభివృద్ధి రాజకీయాలపై మాత్రమే విశ్వాసం ఉన్నాయని, వారి విశ్వాసం బీజేపీపైనే ఉందని చూపిస్తున్నాయన్నారు. భారతీయ జనతా పార్టీపై తమ ప్రేమ, విశ్వాసం, ఆశీర్వాదాలను కురిపించినందుకు అన్ని రాష్ట్రాల కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా తల్లులు, సోదరీమణులు, కుమార్తెలు, మన యువ ఓటర్లకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని ప్రధాని మోదీ అన్నారు. మీ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇస్తున్నానంటూ సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు."ఈ సందర్భంగా పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు! మీరందరూ అద్భుతమైన పని తీరును కనబర్చారు. బీజేపీ పార్టీ అభివృద్ధి, పేద సంక్షేమ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన తీరు ఎంతగానో కొనియాడదగినది. అభివృద్ధి చెందిన భారతదేశమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. మనం ఆగాల్సిన అవసరం లేదు.



అలసిపోకూడదు. మనం భారత్‌ను గెలిపించాలి. ఈ రోజు మనం కలిసి ఈ దిశలో ఒక బలమైన అడుగు వేశాము. అంటూ ట్వీట్ చేశారు.బీజేపీకి మద్దతిచ్చినందుకు తెలంగాణలోని సోదరీమణులకు ధన్యవాదాలు అని ప్రధాని మోదీ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ మద్దతు పెరుగుతోంది. భవిష్యత్తులో కూడా ఈ ట్రెండ్ కొనసాగుతుంది. తెలంగాణతో ఉన్న అనుబంధం విడదీయరానిదని, ప్రజల కోసం పని చేస్తూనే ఉంటాం. ప్రతి బీజేపీ కార్యకర్త కృషిని నేను అభినందిస్తున్నాను. అంటూ పేర్కొన్నారు ప్రధాని మోదీ.

## ఎల్లుండి 'ఇండియా' బ్లాక్ తదుపరి సమావేశం.. కాంగ్రెస్ పార్టీ పిలుపు

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , డిసెంబర్ 03:**
న్యూఢిల్లీ: ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్ తదుపరి సమావేశం ఈ నెల డిసెంబర్ 6న జరుగనున్నది. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సమావేశం నిర్వహణకు కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. కూటమికి చెందిన భాగస్వామ్య పార్టీలైన తృణమూల్, డీఎంకే తదితర పార్టీల అధినేతలకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఫోన్ ద్వారా ఈ విషయం తెలిపారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ విజయం దిశగా దూసుకెళ్లగా 'ఇండియా' బ్లాక్ తదుపరి సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీ ఖరారు చేయడం ప్రాధాన్యత సంతరించుకున్నది.కాగా, యూబీటీ అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలో 'ఇండియా' బ్లాక్ గత సమావేశం ముంబైలో జరిగింది. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీతోపాటు కూటమిలో భాగమైన ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఐదు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రెండు రోజులపాటు జరిగిన ఇండియా కూటమి మీటింగ్‌లో వచ్చే ఏడాది జరుగనున్న లోక్‌సభ



ఎన్నికల్లో బీజేపీని ఎదుర్కొవడంపై ప్రధానంగా చర్చించారు. కలసికట్టుగా ఎన్నికల్లో పోటీ చేయాలని తీర్మానించారు. అలాగే సీట్ల కేటాయింపు కోసం సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

ఇయ్యాల్టి NEWS Local 2 Global
https://epaper.eyyaltynews.com/
చూసి మురవ్వాలే
సోమవారం 04, డిసెంబర్ 2023



## థండర్ థైస్ తో.. చలిలో చెమటలు పట్టిస్తూ జగతీ మేడమ్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 03:** గుప్పెడంత మనసు జగతీమేడమ్ అలియాస్ జ్యోతీరాయ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈమద్య ఆమె నెట్టింట చేసే రచ్చ అంతా ఇంత కాదు. బుల్లితెరను వదిలి వెండితెరపై మెరుపులు మెరిపించడానికి.. సై అంటోంది బ్యూటీ. అందకు తగ్గట్టుఫోటో షూట్లు కూడా చేస్తోంది చిన్నది. తాజాగా ఆమె చేసిన ఫోటో షూట్ యూత్ కు పిచ్చెక్కిస్తోంది. థండర్ థైస్ తో మగమనసులను లాగేస్తోంది. మెరిసే ఆ అందాలకుతగినట్టు పొట్టి గౌనులో విందు చేస్తోంది. ఈ ఫోటోస్ ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.



## రెచ్చిపోయిన ఇంటింటి గృహలక్ష్మి తులసి డాన్స్.. రచ్చరచ్చ చేసిన కస్తూరి శంకర్



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 03**: కస్తూరి శంకర్.. హీరోయిన్ గా ఈమె తెలుగువారికి చాలా తక్కువగా తెలుసు కాని... బుల్లితెర తారగానే ఆమె ఎక్కువగా ఆడియన్స్ ను ఆకట్టుకుంది. ఇంటింటి గృహలక్ష్మి సీరియల్ లో .. అమాయకపు ఇల్లాలు తులసి పాత్రలో కస్తూరి నటన..ప్రేక్షకుల హృదయాలను తాకింది. కాని ఆమె సీరియల్ పాత్రకు.. బయట ఓరిజినల్ క్యారెక్టర్ కు ఏమాత్రం పొంతన ఉండదు. కాంట్రవర్సీలతో కబాడ్డీ ఆడుకుంటుంటుంది కస్తూరి.ఎప్పటికప్పుడే ఏదో ఒక కాంట్రవర్సీ కామెంట్ చేయడం.. లేదా ఎవరినైనా విమర్శించాలి అంటే ఏమాత్రం ఆలోచించకుండా.. అనేస్తుంది. అలా ఆమె ఎన్నో విమర్శలు మూటగట్టుకుంది. ఇక అప్పుడప్పుడుహాట్ అవతారం ఎత్తడంతో పాటు.. అదరిపోయే అందాలు ప్రదర్శిస్తుంటుంది. తాజాగా అలాంటి వీడియేనే ఒకటి బయటకు వచ్చింది. నెట్టింట్ హల్ చల్ చేస్తోంది. ఈమె పోస్ట్ చేసిన లేటెస్ట్ ఫోటోలు, వీడియోలు చూస్తే.. మైండ్ బ్లాక్ అవ్వడం ఖాయం. ఈమె లేటెస్ట్ ఫోటోలు కనుక చూస్తే సిల్క్ చీరలో నడుము అందాలు చూపిస్తూ.. వయ్యారాలు ఒలకబోసింది. ఇవి యూత్ ను సైతం నిద్ర లేకుండా చేసే విధంగా ఉన్నాయి అని చెప్పాలి.

## ‘హాయ్ నాన్న’ ఈవెంట్‌లో విజయ్, రష్మిక ఫొటో వివాదం.. స్పందించిన నాని





**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 03:** టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న తాజా చిత్రం హాయ్ నాన్న. నాని 30 గా తెరకెక్కుతున్న ఈ సినిమాతో శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ మూవీలో టాలీవుడ్ భామ సీతారామం ఫేం మృణాళ్ థాకూర్ హీరోయిన్‌గా నటిస్తోండగా.. మలయాళ నటుడు జయరాం కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రోడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈ సినిమా డిసెంబరు 7న తెలుగుతో పాటు తమిళం, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ క్రమంలో సినిమా ప్రీ రిలీజ్ వేడుక నవంబర్ 29న వైజాగ్‌లోని ఆర్ కే బీచ్ వద్ద ఉన్న గోకుల్ పార్కులో జరిగిన విషయం తెలిసిందే. అయితే ఈ వేడుకలో నటుడు విజయ్ దేవరకొండ, నటి రష్మికకు సంబంధించిన ఫొటోలు స్క్రీన్‌పై రావడం చర్చకు దారితీసింది. దీంతో దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే ఈ ఫొటోలు రావడం పట్ల ఈవెంట్ నిర్వాహకులతోపాటు చిత్రబృందాన్నీ నెటిజన్లు తప్పుబట్టారు. ఈ వివాదం ఇంకా ముదురుతుండటంతో నటుడు నాని తాజాగా స్పందించారు.నాని మాట్లాడుతూ.. విజయ్, రష్మిక ఫొటోలను స్క్రీన్‌పై వేయడం నిజంగానే దురదృష్టకరం. ఆ ఫొటో చూసి మేము కూడా షాకయ్యాం. అలాంటి ఈవెంట్స్ కోసం ఎంతోమంది వర్క్ చేస్తుంటారు. ఇక మేమంతా స్నేహితులమే. సినిమా ప్రమోషన్స్‌లో ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయని వాళ్లకు కూడా తెలుసు. ఆ చర్య వల్ల ఎవరైనా ఇబ్బందిపడి ఉంటే నాతోపాటు చిత్రయూనిట్ అంతా క్షమాపణలు చెబుతున్నాం అంటూ నాని చెప్పుకోచ్చాడు.ఇక తండ్రీకుమార్తెల సెంటిమెంట్‌తో ఈ మూవీ తెరకెక్కుతున్నట్లు తెలుస్తుంది. హాయ్ నాన్నలో బేబీ కియారా, శ్రుతిహాసన్ కీలక పాత్రల్లో కనిపించనుండగా.. డిసెంబర్ 7న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

## సోనియా, రాహుల్ గాంధీలకు బాహుబలి దొరికాడు.. తెలంగాణ సీఎం ఎవరో తేల్చేసిన ఆర్జీవీ



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 03:** తెలంగాణలో ఎన్నికల ఫలితాలు అధికార పార్టీ బిఆర్ఎస్ కి షాకిచ్చాయి. బిఆర్ఎస్ ఓటమి చెందగా.. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో తొలిసారి విజయం సాధించి ప్రభుత్వాన్ని స్థాపించబోతోంది. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. అయితే రేవంత్ రెడ్డి సీఎం రేసులో ప్రధానంగా కనిపిస్తున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీలో చాలా మంది సీనియర్లు ఉండడంతో సీఎం ఎవరు అనేది అధికారికంగా తేలాల్సి ఉంది. ఈ క్రమంలో విజయం సాధించిన కాంగ్రెస్ కి, ప్రధాన భూమిక వహించిన రేవంత్ రెడ్డికి అన్ని వర్గాల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఎలాంటి సంఘటన జరిగినా ముందుగా అటెన్షన్ కొట్టేసే వివాదాస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ.. కాంగ్రెస్ విజయంపై తనదైన శైలిలో స్పందించారు. ‘హాయ్ రాహుల్ గాంధీ, సోనియా గాంధీ.. చాలా ఏళ్ల తర్వాత తొలిసారి కాంగ్రెస్ పార్టీపై నాకు గౌరవం ఏర్పడింది. ఎందుకంటే అది రేవంత్ రెడ్డి వల్లే. ఆయనే తెలంగాణకి కాబోయే సీఎం అని వర్మ తేల్చేశారు. మిగిలిన రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. కాబట్టి తెలంగాణాలో ఇది రేవంత్ రెడ్డి విజయమే, కాంగ్రెస్ విజయం కాదు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు అదృష్టం కొద్దీ బాహుబలి లాంటి రేవంత్ రెడ్డి దొరికారు అని రాంగోపాల్ వర్మ కామెంట్స్ చేశారు.

## ‘గాయాలు, కన్నీళ్లు, చిరునవ్వులే నిజమైనవి’.. ఎమోషనల్ పోస్ట్ చేసిన హీరోయిన్..



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 03**: కళ్యాణి ప్రియదర్శన్.. తెలుగులో అంతగా క్లిక్ కానీ హీరోయిన్. అక్కినేని అఖిల్ నటించిన హలో సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. కానీ ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అంతగా విజయం సాధించకపోవడంతో ఈ ముద్దుగుమ్మకు అనుకున్నంత గుర్తింపు రాలేదు. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో పలు చిత్రాల్లో నటించినప్పటికీ ఈ బ్యూటీ స్టార్ డమ్ అందుకోలేదు. చాలా రోజులుగా తెలుగు సినీ పరిశ్రమకు దూరంగా ఉంటున్న కళ్యాణి.. ప్రస్తుతం మలయాళంలో బ్యాక్ టూ బ్యాక్ మూవీస్ చేస్తుంది. ఓవైపు చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న కళ్యాణి.. అటు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్. నిత్యం లేటేస్ట్ ఫోటోషూట్స్ షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. అయితే తాజాగా కళ్యాణి తన ఇన్ స్టాలో చేసిన ఎమోషనల్ పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరలవుతుంది. ఇటీవల ఆమె ఆంటోని సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది. ఈ మూవీ డిసెంబర్ 1న రిలీజ్ కాగా.. పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలోనే తన కాలికి కట్టుతో ఉన్న ఫోటోను షేర్ చేసింది.ఈ సినిమాలో కళ్యాణి బాక్సింగ్ ప్లేయర్?గా నటించారు. పూర్తి స్థాయి యాక్షన్ డ్రామాకా వచ్చిన ఈ మూవీని ఐన్ స్టీన్ మీడియా, నెక్స్ టెల్ స్టూడియోస్, అల్ట్రా మీడియా ఎంటర్టైన్మెంట్స్ నిర్మించాయి. ఈ చిత్రానికి జోషి దర్శకత్వం వహించగా.. పాన్ ఇండియా లెవల్లో విడుదలై మంచి రెస్పాన్స్ అందుకుంది. అయితే ఈ సినిమా యాక్షన్ సన్నివేశాల్లో కళ్యాణి గాయపడినట్లు తెలుస్తోంది. ఆ గాయాల తాలుకూ ఫోటోలను నెట్టింట అభిమానులతో పంచుకున్నారు.

## ఖుషి నడుము సీన్ రిపీట్ చేస్తూ పిచ్చెక్కిస్తున్న భూమిక.. 45 ఏళ్ల వయసులో కిక్కిచ్చే అందాల జాతర



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 03:** ఒకప్పుడు టాలీవుడ్ హీరోలకు భూమిక లక్కీ హీరోయిన్. యువకుడు చిత్రంతో 2000లో హీరోయిన్ గా పరిచయం అయింది. ఇక ఆల్ టైం క్లాసిక్ ఖుషి చిత్రంతో భూమిక పేరు మారుమోగిపోయింది. ఆ తర్వాత వచ్చిన ఒక్కడు, సింహాద్రి చిత్రాలు భూమికని తిరుగులేని హీరోయిన్ గా నిలబెట్టాయి.కొంతకాలం లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతో కూడా భూమిక అలరించింది. ప్రస్తుతం భూమిక వయసు 44 ఏళ్ళు. సహజంగానే ఈ వయసులో హీరోయిన్ గా ఆఫర్లు తగ్గుతాయి. అక్క, వదిన తరహా పాత్రలు చేస్తూనే కొన్ని ప్రయోగాత్మక చిత్రాలు కూడా చేస్తోంది. భూమిక చివరగా తెలుగులో సీతారామం, సీటిమార్ లాంటి చిత్రాల్లో నటించింది. నాలుగు పదుల వయసు దాటినప్పటికీ భూమిక గ్లామర్ లో ఏమాత్రం పదును తగ్గలేదు. ఆమె తరచుగా పోస్ట్ చేసే పిక్స్ ఫ్యాన్స్ ని విపరీతంగా ఆకర్షిస్తుంటాయి. తాజాగా భూమిక సిగ్గు మొగ్గలేస్తున్నట్లుగా ఉన్న ఫోజులు సర్ప్రైజ్ అనే చెప్పాలి. భూమిక షేర్ చేసిన ఫొటోస్ తో నెటిజన్లు, అభిమానులు పవన్ కళ్యాణ్ ఖుషి చిత్రాన్ని గుర్తు చేసుకుంటున్నారు. ముఖ్యంగా నడుము సీన్ లో డైలాగులు పోస్ట్ చేస్తున్నారు. ఎందుకంటే నీలిరంగు లెహంగాలో భూమిక సిగ్గు మొగ్గలేస్తూ కవ్విస్తోంది. 45 ఏళ్ల వయసులో కుర్రాళ్ళని ఆకర్షించే స్ట్రక్చర్ తో భూమిక మెస్మరైజ్ చేస్తోంది. ఏకంగా నడుము నాభి అందాలు చూపిస్తూ పిచ్చెక్కిస్తోంది. అందువల్లే అభిమానులు ఖుషి చిత్రంలో నటుడు సీన్ ని కామెంట్స్ లో చెబుతున్నారు.అంతే కాదు పెదవుల అందం కూడా దగ్గరగా చూపిస్తూ భూమిక ఇస్తున్న ఫోజులు నెక్ట్స్ లెవల్ లో ఉన్నాయి.

## లాల్ రంగ్ శారీలో లావణ్య త్రిపాఠి రాయల్ లుక్.. మెగా కోడలు బ్యూటీఫుల్ ఫోజులకు ఫిదా



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 03:** మెగా కోడలు లావణ్య త్రిపాఠి పెళ్లి తర్వాత బ్యూటీఫుల్ లుక్స్ లో నెట్టింట అదరగొడుతోంది. అదిరిపోయే అవుట్ ఫిట్లలో దర్శనమిస్తూ అభిమానులను, నెటిజన్లను ఆకట్టుకుంటోంది. తాజాగా చీరకట్టులో రాయల్ లుక్ తో కట్టిపడేసింది. యూపీ బ్యూటీ, లావణ్య త్రిపాఠి మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ను ప్రేమ పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఐదేళ్ల ప్రేమాయణం తర్వాత వీరిద్దరూ ఈనెల మొదటి వారంలో పెళ్లి పీటలు ఎక్కారు. వరుణ్ - లావణ్య పెళ్లి ఇటలీలో గ్రాండ్ గా జరిగిన విషయం తెలిసిందే. హైదరాబాద్ లో రిసెప్షన్ నిర్వహించారు. అయితే వీరి పెళ్లికి ప్రత్యేకమైన దుస్తుల్లో ఆకర్షించారు. బ్యూటీఫుల్ అవుట్ ఫిట్లలో ఆకట్టుకున్నారు. దీపావళికే మెగా కోడలిగా కొణిదెల వారింట అడుగుపెట్టిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడిప్పుడే పెళ్లి బిజీ నుంచి ఫ్రీ అయ్యి.. తన అభిమానులతో మెమోరబుల్ మూవెంట్స్ ను పంచుకుంటోంది. ప్రస్తుతం బ్యూటీఫుల్ అవుట్ ఫిట్లలోని తన ఫొటోలను షేర్ చేస్తోంది. ఇప్పటికే స్టన్నింగ్ అవుట్ ఫిట్లలో మెగా కోడలు ఆకట్టుకుంటున్న విషయం తెలిసిందే. సూపర్ గా ఫొటోషూట్లు చేస్తూ నెటిజన్లను ఆకర్షిస్తోంది. వరుస ఫొటోలతో కట్టిపడేస్తోంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ చీరకట్టులో మెరిసింది. సంప్రదాయ దుస్తుల్లో లావణ్య త్రిపాఠి అచ్చమైన తెలుగమ్మాయిలా ఆకట్టుకుంది. రెడ్ శారీలో రాయల్ లుక్ ను సొంతం చేసుకుంది. తన బ్యూటీఫుల్ స్టిల్స్ తో కట్టిపడేసింది.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838